# మంచిమాటలు

## మల్లాది రామక్రిష్ణశాస్త్రి గారు

[రాముడు నవవధువుతో ఇష్టోపభోగములను అనుభవిస్తూ అత్తవారింటిలో ఉన్నాడు. పెండ్లి వేడుకలన్నీ జరిగిపోయిన పిమ్మట దశరథుడు కొడుకులు కోడండ్లతో నిజరాజధానికి బయలుదేరినాడు.

సీత అరికట్టలేని బాష్పవేగాన్ని బలవంతాన నిరోధించుతూ అలసగమనంతో భర్తతో కూడి తండ్రికి నమస్కరించింది.

జనకరాజర్షి ...మతిమంతుడు...కూతురిని ఊరడించి పోయిరమ్మని దీవనలు ఇచ్చి హితము ఉపదేశించినాడు...]

అమ్మాయి! చక్కనిదాననీ గుణవతిననీ, మహారాజకుమారిననీ.... అనవసరంగా గర్వించవద్దు. ఆడపిల్లలకు పెనిమిటి మెచ్చినదే (మెప్పే) పెద్దరికము.

సంసారం లక్షణంగా తీర్చిదిద్దినట్లు అమరడానికి భార్యాత్వం సాఫల్యత నందడానికి పురుషుడేకారణం......అంతేకాని, నేనే గృహలక్ష్మిని అని ఉత్కర్షఅంతా తానే ఆరోపించుకోవడం అవివేకం అన్నమాట! మేఘవిజృంభణమునకు మెరుపుతీగ ఉపకరించదు; కాని, నీలాంబుదముమాటులేనిదీ తటిల్లత రాణించదు.

మగనిమీద ఎంతకోపంవచ్చినా పరుషంగా నొప్పించేమాటలు అనకూడదు. పెనిమిటిని అదుపులో ఉంచడానికి...ఆలాటిసమయాల్లో...కులపాలికలకు మౌనమే ఉచితమైనదని పెద్దలు అంటారు.

పతివ్రతఅయిన పిల్ల తనశీలమువలన (భార్యయందు గుణసమృద్ధిని ఆశించే) పతిని రక్తునిగా చేసుకుంటుంది. చ్యుతశీల అయినభార్య గుణస్పృహుడైన పతిచేత పరాభవింపబడుతుంది. (అతడు ఆమెను ఆదరించడుకదూ!)

నేను నీకు విశేషంగా చెప్పడం ఎందుకూ! ఒరులచేత వేలు వంపించుకోకుండా...జరాభారంచే క్రుంగిపోయిన ఈముదుసలి హృదయాన్ని వ్రయ్యలు చేయకుండా...నలుగురిచేత ఔననిపించుకునేటట్లు మెలగుము.

(ఈకోరికలు అన్నిటికీ విధికూడా అనుకూలుడు అవుతాడనే నాహృదయ వాంఛితము వ్యర్థమై పోవదని ఆశిస్తూఉన్నాను ..)

[కుమారదాసభూపాలుని జానకీహరణ మహాకావ్యమునుండి.]